# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 24 జనవరి 2025

సంపుటి: 14, సంచిక: 295 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




దిల్‌రాజ్ నివాసంలో... మూడవ రోజు సోదాలు

మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు గుస్సా

2

ఫిబ్రవరి 6న... ఏపీ కేబినెట్ భేటీ




2

## 2030 నాటికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు



### ఏడున్నర లక్షల మందికి ఉద్యోగాలు.. ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

### దావోస్ కేంద్రంగా చంద్రబాబు నేతృత్వంలో ఒప్పందాలు

**అమరావతి జనవరి 23(నిఘా న్యూస్):** ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్ట్రాంగ్‌గా ఉందని, దావోస్‌లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారు. మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన ..మిగతా 2లో

## కృష్ణా జలాల కేటాయింపుపై... సుప్రీంలో ఏపీ పిటిషన్



### ఏపీ పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారిస్తాం

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

**న్యూఢిల్లీ జనవరి 23(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల ..మిగతా 2లో

# చరిత్ర సృష్టించిన... పెట్టుబడుల వేటగాడు

### దావోస్ వేదికగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు



- ప్రధానంగా ఆరు ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు
- సీఎం రేవంత్ రెడ్డి ఒప్పందాలతో
- సుమారు 49,550 మందికి ఉద్యోగాలు
- పెట్టుబడుల్లో రికార్డు నమోదు చేసిన రేవంత్ బృందం
- మరింత ఆకర్షణగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్
- బాగా పనిచేసిన తెలంగాణ రైజింగ్ నినాదం
- నాలుగు రోజుల దావో పర్యటనలో రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

**హైదరాబాద్ జనవరి 23(నిఘా న్యూస్):** ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు దావోస్ పర్యటనలో పాల్గొన్నారు. దాదాపు నాలుగురోజుల పర్యటనలో సిఎం రేవంత్ బృందం బిజీగా గడిపింది. అనేక కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్శించింది. తెలంగాణ రైజింగ్ నినాదాం బాగా కలసి వచ్చింది. అలాగే హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ పనికి వచ్చింది. దీంతో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి. ప్రధానంగా 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, ..మిగతా 2లో



## హైదరాబాద్ కంపెనీలతో... దావోస్‌లో ఒప్పందాలు!

### ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

### ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు

**హైదరాబాద్ జనవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.



## పోచారం క్యాంపస్‌ను విస్తరించనున్న ఇన్ఫోసిస్

### అదనంగా 17 వేల ఉద్యోగాలు

### ఫస్ట్ ఫేజ్‌లో రూ. 750 కోట్లతో ఐటీ భవనాలు

**హైదరాబాద్ జనవరి 23(నిఘా న్యూస్):** ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేష్ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35 వేల మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో ..మిగతా 2లో

## కొత్త రేషన్ కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి

### రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం : ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్ జనవరి 23(నిఘా న్యూస్):** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ..మిగతా 2లో



## విస్తరిస్తున్న మహా నగరం

### త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లు

**హైదరాబాద్ జనవరి 23(నిఘా న్యూస్):** హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రై సిటీలు ఉండగా నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు ..మిగతా 2లో

## సీతక్క వ్యాఖ్యలతో వేడెక్కిన ఎన్నికల ఫీవర్



- గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు
- 1,14,620 వార్డులకు ఎన్నికలను నిర్వహించనున్న ఎన్నికల సంఘం
- ఏ నలుగురు కలిసినా ఎన్నికలపై చర్చ

**హైదరాబాద్ జనవరి 23 (నిఘా న్యూస్):** తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు. పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా ఓట్లు పడతాయా, అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న ..మిగతా 2లో



2

## సరస్వతీ పవర్ ప్లాంట్... అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ రద్దు

### పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ప్రకటన

# చరిత్ర సృష్టించిన పెట్టుబడుల వేటగాడు

మొదటి పేజీ తరువాయి...

సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3,400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు ఏర్పాటు చేయనుంది. . 5,440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.. 7 వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.60 వేల కోట్ల భారీ పెట్టుబడికి అమెజాన్ ముందుకు రావడం విశేషం. ఇకపోతే కంట్రోల్ ఎస్ తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేయనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో 3,600 మందికి ఉపాధి దక్కనుంది. జేఎస్ డబ్ల్యూ సంస్థ రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు దక్కనున్నాయి. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ కూడా తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇకపోతే మేఘా ఇంజినీరింగ్ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది: రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయనుంది. రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో , 5,250 మందికి ఉపాధి రానుంది.



హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీంతో. 5వేల మందికి ఉపాధి కలుగనుంది. హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ చేపట్టనుంది.. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ ద్వారా 5వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణకు అంగీకరించింది. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్ ద్వారా రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17 వేల ఉద్యోగాలు దక్కనున్నాయి. ఇకపోతే యూనిలివర్ కంపెనీ కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఏర్పాటుకు అంగీకరించింది. . 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు. రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెటటనుంది. అమెరికాకు చెందిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ (గ్రూప్ కంపెనీ) అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఏడు వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుగా హైదరాబాద్‌లో నూతన కార్యాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. మొత్తంగా అనేక ఒప్పందాలు, పెట్టుబడులతో తెలంగాణ దావో వేదికగా మంచి స్పందనను సంపాదించింది. రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాయనే చెప్పాలి.

# 2030 నాటికి 10 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి...

వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందన్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోందని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.

### కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్‌న్యూస్

దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

### పారిశ్రామికవేత్తలతో లోకేశ్ వరుస భేటీలు

దావోస్‌లో ఏపీ బృందం పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో అపోలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాలెడ్జ్ ఎకానమీకి దోహదపడేలా ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. టైర్ల తయారీ, నిర్వహణలో శ్రామికశక్తి తయారీకి సహకరించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం



స్థానిక విద్యా సంస్థలతో కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రబ్బరు తోటలు, ప్రాసెసింగ్ కోసం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. మరోవైపు నీరజ్ కన్వర్ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తులపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాతో లోకేశ్ భేటీ అయ్యారు. స్విస్ నుంచి సాంకేతికత, యంత్రాల తయారీకి సహకారం కోరుతున్నట్లు చెప్పారు. హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభాగాల తయారీకి సహకరించాలన్నారు. ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాల తయారీలో ఆర్అండ్‌డీ హబ్‌లు, విశ్వవిద్యాలయాలకు సహకారాన్ని అందించాలని కోరారు. ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (టీఈపీఏ) ద్వారా సహకారం అందించాలన్నారు. స్థానిక తయారీదారులను యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు క్రిస్టెల్లా మాట్లాడుతూ.. ఏపీలో కీలక రంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాలన్నారు. ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఏపీ పూర్తి అనుకూలమని చెప్పారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించాలని చెప్పారు. ప్రతిభావంతుల కోసం శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్ మాట్లాడుతూ.. ఏపీ విజ్ఞప్తిపై డైరెక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## సరస్వతీ పవర్ ప్లాంట్...
# అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ రద్దు

**అమరావతి జనవరి 23(నిఘా న్యూస్):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

# సీతక్క వ్యాఖ్యలతో వేడెక్కిన ఎన్నికల ఫీవర్

మొదటి పేజీ తరువాయి...

వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే, గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.




## ఫిబ్రవరి 6న...
# ఏపీ కేబినేట్ భేటీ

**అమరావతి జనవరి 23 (నిఘా న్యూస్):** ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగనుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం కోసం పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశంలో కీలక అంశాలను చర్చించి ఆమోదం తెలుపనున్నారు. పంచాయతీల్లో ఈ గవర్నెన్స్ అమలు తదితర అంశాలను చర్చించే అవకాశముంది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీజీ భరత్, ఉన్నతాధికారులు దావోస్‌లో పర్యటిస్తున విషయం తెలిసిందే. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు గాను దావోస్‌లో జరిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను కలిశారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగియనుంది. చంద్రబాబు బృందం అక్కడి నుంచి బయలు దేరి అర్ధరాత్రి ఢల్లీకి, శుక్రవారం ఏపీకి చేరుకోనున్నారు.



# కృష్ణా జలాల కేటాయింపుపై సుప్రీంలో ఏపీ పిటిషన్

మొదటి పేజీ తరువాయి...

విషయంలో గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతుకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది. అందుకు అనుగుణంగా స్పందించిన ధర్మాసనం ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు వింటామని తెలిపింది. ఆ మేరకు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# విస్తరిస్తున్న మహా నగరం

మొదటి పేజీ తరువాయి...

20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపు దిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## పోచారం క్యాంపస్‌ను
# విస్తరించనున్న ఇన్ఫోసిస్

మొదటి పేజీ తరువాయి...

అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. అటు, తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వంతో జరగ్గా, రాష్ట్రంలో డేటా సెంటర్లను సంస్థ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడింతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంత మయ్యాయి.



## కొత్త రేషన్ కార్డులతో
# 40 లక్షల మందికి లబ్ధి

మొదటి పేజీ తరువాయి...

ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలోని నారాయణపూర్, మానకొండూరులో నిర్వహించిన గ్రామసభలకు హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి. రేషన్ దుకాణాల్లో ఇక నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తేల్చి చెప్పారు. అయితే రేషన్ కార్డు రాని వారు అధైర్యపడొద్దని అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రతిపక్షాలు ఆరోపణలను ఎవరూ పట్టించుకోవద్దని చెప్పారు.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు. ఈనెల 24వ తేదీ వరకు కొనసాగనున్నాయి. అయితే ఇప్పటికే రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. అందులో పేరు లేకపోతే ఈ గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడంతో ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు.




# దిల్‌రాజ్ నివాసంలో... మూడవ రోజూ సోదాలు

### మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు గుస్సా

**హైదరాబాద్ జనవరి 23(నిఘా న్యూస్):** ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు గురువారం కొనసాగాయి. డాక్యుమెంట్లు తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా, దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ, రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది. అలాగే విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కినన సంక్రాంతి వస్తున్నాం చిత్రం సైతం రిలీజ్ అయింది. ఇక డిసెంబర్ తొలి వారంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప 2 చిత్రం విడుదలైంది. చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకొన్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతల నివాసాలు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. అయితే దిల్ రాజ్ నివాసంలో తనిఖీలు ఇంకా కొనసాగుతోన్నాయి. మరోవైపు ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం అయితే నడుస్తోంది. అదీకాక పుష్ప 2 చిత్రం సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ చిత్ర నిర్మాతలు నివాసాల్లో సైతం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఇటీవల విడుదలైన చిత్రాలను ఎన్ని కోట్ల రూపాయిలతో నిర్మించారు. అంత నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు. ఆయా సినిమాలకు ఏ మేర లాభాలు వచ్చాయి. పన్నుల రూపంలో ఎంత చెల్లించాల్సి ఉంది.. తదితర అంశాలకు సంబంధించి ఆ యా చిత్ర నిర్మాతలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు తేజేశ్వరరావుకు ఘన సన్మానం



**శ్రీకాకుళం, జనవరి 23 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావుకు శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్ష పగ్గాలు చేపట్టిన శుభ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎచ్చెర్ల బిజెపి ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ టెక్కలి ఇన్చార్జి అట్టడ రవి బాబ్జి, శ్రీకాకుళం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా బిజెపి ఫోకస్ పర్సన్ పూడి తిరుపతిరావు, లుకలాపు గోవిందరావు, శ్రీకాకుళం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి తనయుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్ మనోహర్ నాయుడు తదితరులు జిల్లా బిజెపి అధ్యక్షులకు పుష్పగుచ్చాలు అందించి దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు

### కౌన్సిలర్ సప్పిడి లావణ్య ముదిరాజ్,



**మహేశ్వరం, జనవరి 23 (నిఘా న్యూస్):** అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని కౌన్సిలర్ సప్పిడి లావణ్య ముదిరాజ్, అధికారులు రఘుపతి, జానకి తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ 13వ వార్డులో ప్రజా పాలన వార్డు సమావేశం నిర్వహించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా రేషన్ కార్డు లేనివారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన సభలో ప్రజల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు అందజేయాలని కౌన్సిలర్ సప్పిడి లావణ్య ముదిరాజ్ అధికారులను కోరారు. ప్రజలు దరఖాస్తు చేసుకున్న ఫారంలను పరిశీలించి, అర్హులైన పేర్లను గుర్తించి, వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## జననం తప్ప మరణం లేని యోధుడు నేతాజీ

### జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి

### గుండ్ల పోచంపల్లిలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**మేడ్చల్, జనవరి 23 (నిఘా న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ రక్తాన్ని ధారపోయండి, మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని పలికిన ధీశాలి నేతాజీ అని అన్నారు. జనం తప్ప మరణం లేని యోధుడు నేతాజీ, దేశ యువత మహనీయుని అడుగుజాడలో నడవాలని ఆయన అన్నారు. భారతదేశ చరిత్రపుటల్లో నిలిచి పోయిన కొద్దిమంది నేతలో నేతాజీ ప్రముఖుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కృష్ణ గౌడ్, కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్, బీజేపీ నాయకులు రవీందర్ గౌడ్, కిషన్, అర్జున్ బాబు, మహేష్, సురేష్, సుమన్, రామారావు యూవమోర్చా అధ్యక్షులు బట్టికాడి విక్రం,నవీన్, శ్రీకాంత్, నాగరాజ్, అరుణ్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద రామాపురంలో ఉచిత పశువైద్య శిబిరం



**చంద్రగిరి, జనవరి 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్దరామాపురం పంచాయతీ చిగరపల్లిలో ప్రభుత్వ ఉచిత పశు వైద్య శిబిరం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతనేని బాలాజీ నాయుడు,బుల్లి మోహనకృష్ణలు విచ్చేశారు. గ్రామంలో ఉన్నటువంటి పశువులకు పిడుదుల మందు పిచికారి చేయడం జరిగింది.మేకలకు,దూడలకు,పశువులకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది.ముఖ్యంగా గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. అనంతరం పశువులకు ఉచిత మందులు అనంతనేని బాలాజీ నాయుడు,బుల్లి,మోహనకృష్ణల చేతుల మీదుగా పంపిణీ చేశారు.పశువులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, హిమబిందుతదితరులు పాల్గొన్నారు.

# బాచేపల్లి గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట్, జనవరి 23 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా బాచేపల్లి లో గురువారం డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అర్హులైనటువంటి వారికి సంక్షేమ పథకాలు అందజేస్తాము. అలాగే ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారు రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొంత మేరకు పేర్లు వచ్చాయని వెల్లడించారు. అర్హులైనటువంటి వారికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రతి ఒక్కరికి కృషి చేస్తానని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలు మహాలక్ష్మి గృహ జ్యోతి సబ్సిడీగ్యాస్ 200 యూనిట్ల కరెంటు, రైతు రుణమాఫీ మాఫీ చేశాం. ప్రతి ఒక్కరికి అర్హులైనటువంటి వారికీ సంక్షేమ ఫలాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని నిరుపేదలకు ఎంజిఎన్ఆర్ఎస్ లో 2023 లేదా 2024 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు పని చేసి ఉండాలి. వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12 వేలు ప్రభుత్వం అందజేస్తుంది రైతు భరోసా సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా వర్తిస్తుంది. సంవత్సరానికి 12 వేలు అందజేస్తామని అలాగే రేషన్ కార్డు అలాగే ఇందిరమ్మ ఇండ్లు పేరు లేని వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అపోహలు నమ్మొద్దు అని పేర్కొన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని పూర్తిస్థాయిలో అధికారులు పారదర్శకంగా జాబితాను పరిశీలన చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. అందులో ఏమైనా పొరపాటు జరిగితే తిరిగి దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. పాదదర్శక జాబితా సిద్ధం చేస్తున్నామని గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు తమ దృష్టికి వచ్చి అలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ ఎంపీడీవో రమేష్ బాబు, తాసిల్దార్ నాగజ్యోతి, ఎంపీఓ శ్రీనివాసులు, పిఎ సీస్ చైర్మన్ సంగారెడ్డి దుర్గారెడ్డి ఆర్ ఐ జాన్సన్ సెక్రెటరీ, బొజ్జం రమేష్ కుమార్ శ్రీకాంత్ ప్రవీణ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళంలో ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా నిరసన



**శ్రీకాకుళం, జనవరి 23 (నిఘా న్యూస్):** ఎయిర్ పోర్టుకు బలవంతపు భూసేకరణ ఆపాలని,సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టవద్దని వామపక్షాలు ఆధ్వర్యంలో గురువారం కలక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్,సీపీఐ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా దశల వారీగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్లకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నాయని విమర్శించారు.మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో 20 గ్రామాల్లో 1400 ఎకరాలు భూమిని ప్రజల నుండి బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.వంశధార ఆధునీకరణకు 1500 కోట్లు కేటాయిస్తే చివరి భూముల వరకూ రెండు పంటలకు నీరు అందిస్తే ఏడాదికి రైతులకు 1000 కోట్లు ఆదాయం వస్తుందని,తద్వారా జిల్లా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.ఎయిర్ పోర్టుకు వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు కొమర వాసు ఆధ్వర్యంలో జరిగిన నిరసన దీక్ష కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.కృష్ణమూర్తి,పోరాట కమిటీ నాయకులు లండ రామస్వామి, జోగి అప్పారావు,చిత్త గున్నయ్య,మర్ల సంతోష్,తెప్పల గుణ్ణయ్య,నల్ల పరశురామ, గుంటు లోకనాథం, డి.సురేష్, డి.దానయ్య, రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోనారి మోహన రావు,జీ. సింహాచలం, టి.అజయ్ కుమార్, మామిడి తులసయ్య, మామిడి మాధవ రావు, హేమారావు చౌదరి,నల్ల హడ్డి, వంకల మాధవరావు, పి.కుసుమ, కృష్ణవేణి, నీలంరాజు, భాస్కరరావు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తరతరాలకు తరగని స్ఫూర్తిని నింపిన సుభాష్ చంద్రబోస్

### డీజీ పురం పాఠశా లలో సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు




**శ్రీకాకుళం, జనవరి 23 (నిఘా న్యూస్):** బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు స్వాతంత్ర్య సమరయోధులు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు బోస్ జీవిత చరిత్రపై వక్తృత్వపు పోటీ నిర్వహించారు. తొలుత పాఠశాల అవరణలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి,జాతీయనాయకుల విగ్రహాలకు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని లక్ష్మికాంతం పుష్పమాలలు వేసి నివాళలర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ గొప్ప జాతీయ నాయకుడని, ఐ.సి.ఎస్.వంటి ఉన్నత చదువు చదివి కూడా భారతీయుల స్వేచ్ఛా స్వాతంత్ర్యముల కొరకు జైహింద్ అనే నినాదంతో ఆజాద్ హింద్ ఫౌజ్ (భారత జాతీయ సైన్యం) అనే సైన్యాన్ని ఏర్పరచి,మీ రక్తం నాకు ఇవ్వండి నేను మీకు స్వాత్రంత్రాన్ని ఇస్తాను అంటూ దేశ ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తిని రగలించిన వీరుడని కొనియాడారు. బ్రిటిష్ వారితో తుదిశ్వాస వరకు పోరాడి అమరుడయ్యారని,అతనిని మనమంతా నేతాజీ అని పిలుస్తామని,భారతీయ ప్రజల్లో చిర స్థాయిగా నిలిచిపోయి, తరతరాలకు తరగని స్ఫూర్తిని పంచిన మన నేతాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు,పార్వతి,ఉమ,రాము,చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, శ్రీనివాసరావు, దయాసాగర్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలపడితేనే సమస్యల పరిష్కారం



- సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
- 25న సంగారెడ్డిలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

**వైరా, జనవరి 23 (నిఘా న్యూస్):** సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ రాష్ట్ర మహాసభలు జనవరి 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, మహాసభల జయప్రదం కొరకు 25వ తేదీన జరుగు బహిరంగ సభ పోస్టర్లను సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 25వ తేదీన సంగారెడ్డిలో జరుగుతున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బహిరంగ సభలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై మహాసభలో అనేక అంశాలు చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, పేదలు కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి యువజన హక్కుల కోసం పోరాడుతున్న పార్టీకి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, పార్టీ డివిజన్ నాయకులు మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, కే.నరేంద్ర, చెరుకుపల్లి కుటుంబరావు, బానోత్ బాలాజీ, తోట నాగేశ్వరావు, కొండబోయిన ఉమా, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వజ్జా రామారావు, ఏర్పుల రాములు, బోయినపల్లి శ్రీనివాసరావు, తాతా పద్మ, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలి



**శ్రీకాకుళం, జనవరి 23 (నిఘా న్యూస్):** ఆడపిల్లలని రక్షిద్దాం, ఆడపిల్లలని చదవనిద్దాం అనే నినాదంతో ఎచ్చర్ల మండలం కుప్పిలిగెడ్డ జడ్.పి.హైస్కూల్లో కేస్ వర్కర్ కుప్పిలి ప్రసన్న రాణి వన్ స్టాప్ సెంటర్ల ద్వారా అవగాహన కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళలు, ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి స్వీయ రక్షణకై విద్యార్థినులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు.సురక్షిత స్పర్శ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా,అత్యాచారాలు వంటి పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నిరాశ్రులకులు అయిన ఆడపిల్లలకు, మహిళలకు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ వారు నిర్వహిస్తున్న హెూమ్స్ ఉన్నాయని తెలిపారు. ఆడపిల్లలకు మహిళలకు ఎటువంటి కష్టం కలిగిన 100,1098, 181,112 హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఆపద సమయంలో ఉన్న మహిళలకు ఆపన్నహస్తంగా ఒన్‌స్టాప్ సెంటర్లు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మావతి, మహిళ కానిస్టేబుల్ చంద్రిక,ఇతర భోధన సిబ్బంద పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించాలి

### ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నేతలు



**ఉప్పల్, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును బిజెపి నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, కొత్త రేషన్ కార్డ్ ల విషయంలో అర్హులందరికీ అందేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పథకాలకు సంబంధించిన కార్యాచరణ చేపడతామని ప్రస్తుతం ఇంటింటి సర్వే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.శిల్పా రెడ్డి, ఏసూరి యాదగిరి, రేవెల్లి రాజు, సింగారం కార్తీక్, వర్కల రాజేందర్ గౌడ్, గొరిగె వెంకటేష్, బోరంపేట మురళి, ఈదులకంటి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో అవకతవకలు జరిగితే చర్యలు

### చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల



**చిలుకానగర్, జనవరి 23 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ఇంటింటి సర్వే ను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పలు కాలనీలో బస్తీల్లో పర్యవేక్షించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సర్వే చేసే సిబ్బంది లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్కరి ఇంటిని సందర్శించాలని సర్వేని పారదర్శకంగా జరపాలని సర్వేలో ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. డివిజన్ పరిధిలో దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్క లబ్ధిదారుడికి అన్యాయం జరిగినా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దరఖాస్తులను సమగ్రంగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలను పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## కనబడకుండా పోయిన అంగన్వాడి టీచర్

### కొత్త గోల్ తండా అంగన్వాడీని ఒకటవ అంగన్వాడిలో కలిపేశారు



**అనంతగిరి, జనవరి 23 (నిఘా న్యూస్):** జనవరి 23 మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో గల మూడవ అంగన్వాడి కేంద్రాన్ని 1వ అంగన్వాడి కేంద్రానికి క్లబ్ చేసినట్లు సిడిపిఓ పారిజాత తెలిపారు.గురువారం ఆమె మాట్లాడుతూ మూడవ అంగన్వాడి కేంద్రానికి చెందిన టీచర్ విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహించడంతో పలుమార్లు షోకాజ్ నోటీసులు జారీచేసమని, తదుపరి చర్యల నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారికి రిపోర్ట్ చేశామనీ అన్నారు. సదురు అంగన్వాడీ టీచర్ అప్స్కాండ్ లో ఉండడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా అదేవిధంగా ప్రీ స్కూల్ పిల్లలు ముగ్గురే ఉండడంతో ఒకటవ కేంద్రానికి క్లబ్ చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా పిల్లలకి పోషకాలతో కూడిన సమతుల్య ఆహారం అందించాలని,పిల్లల సంఖ్యను అంగన్వాడీలో పెంచే విధంగా కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంగ, ప్రెసిడెంట్ ప్రైమరీ ప్రిన్సిపాల్ మోతిలాల్,స్థానిక మాజీ సర్పంచ్ బానోతు బాబు నాయక్,టీచర్ శ్రీదేవి,అంగన్వాడి టీచర్ గంగా తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నుండి రైలాపూర్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి

### ఈటలకు వినతి పత్రం సమర్పించిన కౌన్సిలర్ వంగేటి లావణ్య



**మేడ్చల్, జనవరి 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నుండి రైలాపూర్ వరకు నూతన రోడ్డు నిర్మాణం, రైలాపూర్ గౌడవెల్లి మధ్య గల కల్వర్టు నిర్మాణం కోసం గురువారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు గిర్మాపూర్ కౌన్సిలర్ వంగేటి లావణ్య రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ నుండి గిర్మాపూర్ మీదుగా రైలాపూర్ వరకు రోడ్డు గుంతల మయంగా ఉందని వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి నూతన రోడ్డు నిర్మాణాలుచేపట్టాలని ఎంపీ ఈటల రాజేందర్ కు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు శైలజ, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వంగేటి రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాఘవ రెడ్డి, గిర్మాపూర్ మాజీ బూత్ అధ్యక్షులు బండి విష్ణు గౌడ్, బిజెపి నాయకులు వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెదక్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్ గౌడ్, స్వర్గం వెంకట్ నారాయణ, ఎక్కల్ దేవ్ వెంకటేష్ యాదవ్, శ్రీరాములు, మల్లికార్జున్ గౌడ్, తలారి మల్లేష్, మామిడి వెంకటేష్, పసుల నారాయణ, శ్రీనివాస్, సుభాష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-తూప్రాన్, జనవరి 23 (నిఘా న్యూస్):

## డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు



**పెబ్బేరు, జనవరి 23 (నిఘా న్యూస్):** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2014లో ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ... డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేకపోగా మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం లేదన్నారు. అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయక పోవడంతో సిలబస్ పూర్తికాక విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారుతుందని వాపోయారు. తక్షణమే ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పరమేష్, పల్లవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతర్ పల్లిలో సుభాష్ చంద్రబోస్ జయంతి




**తూప్రాన్, జనవరి 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ పూలమాలకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ యువకుడు కొలిచెలిమి లక్ష్మణ్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ 1897లో భారతదేశంలోని ఒడిషాలోని కటక్ పట్టణంలో ఒక ధనిక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ బోస్ లాయరు, గొప్ప జాతీయవాది, బెంగాల్ శాసనమండలికి ఎన్నికయ్యాడు. 1920లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై అందులో నాలుగవ స్థానంలో నిలిచాడు. ఇంగ్లీషులో అత్యధిక మార్కులు సాధించాడు. అయినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన నారంభించాడు. భారత జాతీయ కాంగ్రెస్ యువజన విభాగంలో చురుకైన పాత్ర నిర్వహించ సాగాడని..

## యువతలో పోరాట స్ఫూర్తిని నింపిన నేతాజీ

### యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర




**పంజాగుట్ట, జనవరి 23 (నిఘా న్యూస్):** యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌జయంతి వేడుకలను హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. భారత స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్ అన్నారు. ఆజాద్ హిందు ఫౌజ్‌ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన యోధుడు నేతాజీ అన్నారు. నేటి యువతరం ఆ మహనీయుడి అడుగుజాడల్లో నడుస్తూ అవినీతి రహిత సమాజం కోసం పాటుబడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేరాయిగూడెం గ్రామ సభలో వసతుల లోపం

### కుర్చీలు లేక ఎండలోనే ప్రజల ఇబ్బందులు



**అశ్వారావుపేట, జనవరి 23 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండల కేంద్రంలో పేరాయిగూడెం పంచాయితీలో నిర్వహించిన గ్రామసభలో కనీస వసతులు లేకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. కార్యక్రమానికి విచ్చేసే ప్రజల సంఖ్యను అంచనా వేయడంలో అధికారులు విఫలమవడంతో నీడ కోసం టెంట్లు, కూర్చోవడానికి కుర్చీలు సమకూర్చలేక పోయారు. దీనివల్ల ఎండ తీవ్రతకు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తొలుత గ్రామసభ సజావుగా సాగినా, అనంతరం రసాభసగా మారింది. అధికారులు చదివిన జాబితాలో అర్హులైన కొందరి పేర్లు లేక పోవడంతో గ్రామస్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కనీస వసతులు కూడా కల్పించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**చంద్రగిరి, జనవరి 23 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల,చంద్రగిరి,ఎర్రావారిపాళ్యం,తిరుపతి రూరల్, చిన్నగొట్టిగల్లు,రామచంద్రపురం మండలాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాకాల మండలంలో టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను స్థానిక నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకుల సమక్షంలో నిర్వహించారు. టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డికి ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికి,శ్యాలువా కప్పి సన్మానించారు.అందరికి అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పులివర్తి సుధా రెడ్డి పాకాల జడ్పిటిసి నంగా పద్మజాబాబు రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మంత్రి నారా లోకేష్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి అధ్యక్షుడు నాగరాజు నాయుడు, కార్యదర్శి పల్లుగు కుమార్,పట్టణ అధ్యక్షుడు డి.మోహన్ నాయుడు,చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, మాజీ ఎంపీపీ చాముండేశ్వరి,మాజీ జడ్పిటిసి విజయలక్ష్మి, అనంతనేని బాలాజీ, మందలపు వెంకటేష్ బాబు,రావిళ్ళ మోహన్, డేవిడ్ సురేష్, అరుణ, బుల్లి, ఈశ్వర్ చౌదరి,మధు నాయుడు, అనంతనేని మోహన్ నాయుడు, కె.సురేష్, వాణి ప్రసాద్,రెడ్డి ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనే శ్రీకాంత్



**చిలుకానగర్, జనవరి 23 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ చిలుకా నగర్ డివిజన్ లో భారత స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన భారతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు చిలుకానగర్ చౌరస్తాలో బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 11 సార్లు జైలుకు వెళ్లిన సుభాష్ చంద్రబోస్. ఆంగ్లేయుల కబంధ హస్తాల నుంచి భరతమాతను రక్షించేందుకు 'చలో ఢిల్లీ', 'నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను' అనే నినాదాలను ఇచ్చారు. నేతాజీ ఆధ్వర్యంలో 1944 ఫిబ్రవరి 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. బ్రిటిష్ వారిని స్వాతంత్రం కోసం గడగడ గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ గొప్ప స్వాతంత్ర యోధులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, బొమ్మగొని దాస్ గౌడ్, వైద్యుల వీరారెడ్డి, కంచర్ల భరత్ రెడ్డి, అజయ్ గుప్తా, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మ, సత్యనారాయణ యాదవ్, కొండల్ రావు, రామరాజు యాదవ్, దాసరి యాదగిరి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, రాయల్ సతీష్, వేణుగోపాల్ రెడ్డి, పెరుమాళ్ శివ కుమార్, రేషం మనోజ్, సుమన్ నాయక్, నాయిని మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# యావపూర్ లో సజావుగా సాగిన ప్రజా పాలన సభ



**తూప్రాన్, జనవరి 23 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం తూప్రాన్ మండలంలోని యావాపూర్ లో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా లిస్టులోని పేర్లను అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ యంజాల స్వామి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పేదలు ఇండ్ల నిర్మాణం కొరకు ఎదురు చూశారని పెళ్లయిన కొత్త గంటలకు రేషన్ కార్డు లేక ఇబ్బందులకు గురయ్యారని వారందరికీ ఊరట కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా అనే కార్యక్రమాన్ని యావపూర్ గ్రామంలో నిర్వహించారు. కాంగ్రెస్ ఇందిరమ్మ భరోసా గ్రామ కమిటీ, అధికారులు చదవడం జరిగిందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ వచ్చే విధంగా న్యాయం చేకూరుస్తామని కాంగ్రెస్ నాయకులు ఎంజాల స్వామి పేర్కొన్నారు. ఇందులో గ్రామ సెక్రెటరీ రంగమ్మ, సంతోష్ రెడ్డి, కుమ్మరి నర్సింలు, శేరి బాపురెడ్డి, చెట్లపల్లి రామస్వామి, కుమార్, కుతాడి గణేష్ తదితరులు ఉన్నారు.

# వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి






### శ్రీకాకుళంలో రహదారి భద్రత పై అవగాహన సదస్సు

**శ్రీకాకుళం, జనవరి 23 (నిఘా న్యూస్):** యూత్ క్లబ్ అఫ్ బెజ్జిపురం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై వాలంటీరింగ్ సపోర్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వలన ప్రతిరోజు సుమారుగా 328 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, భద్రత ప్రచారాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ భారతదేశం 199 దేశాలలో రోడ్డు ప్రమాదాలు మరణాల సంఖ్యలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. ట్రాఫిక్ నిబంధన తప్పక పాటించాలని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ కెవి ఉజ్వల్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మితిమీరిన వేగం ప్రమాదకరమన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. అనుకోకుండా ప్రమాదం జరిగితే హెల్మెట్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. యూత్ క్లబ్ అఫ్ బెజ్జిపురం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎమ్ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించి, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు,యూత్ క్లబ్ అఫ్ బెజ్జిపురం కోఆర్డినేటర్ మాధవి యువతీ యువకులు ఎన్.వై.కె వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డుసభల ద్వారా పేదలకు సంక్షేమ ఫలాలు

### వార్డు సభలో కార్పొరేటర్ గుండు చందన




**వరంగల్, జనవరి 23 (నిఘా న్యూస్):** వార్డుసభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యమని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన అన్నారు. గురువారం 42వ డివిజన్ రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్లో కార్పొరేటర్ గుండు చందన అధ్యక్షతన ప్రజాపాలన వార్డుసభ జరిగినది. ఈ వార్డుసభలో కార్పొరేటర్, అధికారులు ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గుండు చందన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు లేక ఉన్న రేషన్ కార్డులో అదనపు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు లేక పోవడం వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను, రేషన్ కార్డులు ఉన్న వారిలో అదనపు కుటుంబ సభ్యుల నమోదులను ఈ వార్డు సభల ద్వారా ఎంపిక చేస్తున్నదని అన్నారు. దీనివలన ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేద మధ్యతరగతి ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ వార్డు సభలలో నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా కోసం నూతనంగా దరఖాస్తులను అందించాలని గుండు చందన డివిజన్ ప్రజలను కోరారు. ఈ వార్డు సభ ద్వారా 42 వడివిజన్లో ఇప్పటివరకు 90 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని ఇంకా 193 రేషన్ కార్డుల దరఖాస్తులు ఎంక్వయిరీ చేయనున్నారని అదనంగా ఈరోజు వచ్చే దరఖాస్తులతో పాటు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందించడం జరుగుతుందని అన్నారు. గురువారం దరఖాస్తు ఇవ్వగా మిగిలిన వారు ఎవరైనా ఉంటే కాశిబుగ్గలోని జి డబ్ల్యూ ఎం సి సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయవచ్చని గుండు చందన తెలిపారు. ఈ ప్రజాపాలన వార్డుసభ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఆఫీసర్ అనిల్ కుమార్, వరంగల్ ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఖిల్లా వరంగల్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు, డివిజన్ ఆఫీసర్ ఆరోగ్యం, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ, నాయకులు ఎలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, జింక రమేష్, విలాసాగరం శ్రీను, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, కంచ మల్లయ్య, కెంచ నరేష్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, ఆవునురి రవి, జింక కుమార్, మహిళలు మునుకుంట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, కల్పనతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణాకర్, మెప్మా సి ఓ ప్రవీణ్, శానిటరీ జవాన్లు అశోక్, రాజయ్య, ఆర్పీలు మాడిశెట్టి కవిత, బజ్జూరి సురేఖ, ఎలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, కైరకొండ మహేశ్వరి లతోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పటేల్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్



**అంబర్ పేట, జనవరి 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని పటేల్ నగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో రోడ్డు పాడైపోయి పూర్తిగా గుంతలమైన మారి ఉండటానికి గమనించిన కార్పొరేటర్ వెంటనే సిబ్బందిని అక్కడికి పిలిపించారు. తన సొంత డబ్బులతో సిమెంట్ బ్యాగులను కార్పొరేటర్ తెప్పించి,రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ వాసులు మన్సూర్, శమీ, షాబాజ్,ఆశ్ర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి జంబోరి క్యాంప్ కు లక్ష్మణ్ నాయక్ ఎంపిక



**అంబర్ పేట, జనవరి 23 (నిఘాన్యూస్):** జాతీయ డైమండ్ జూబ్లీ జంబోరి భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిరానికి కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ వి.లక్ష్మణ్ నాయక్ ఎంపికయ్యారు. ఈ క్యాంప్ ఈనెల 28 నుంచి ఫిబ్రవరి 3 దాకా తమిళనాడులోని తిరుచిరాపల్లి లో జరుగుతుంది. హైదరాబాద్ జరిగే పరేడ్ లో కూడా లక్ష్మణ్ నాయక్ భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ నాయకత్వం వహించారు. హైదరాబాద్ జిల్లా శిక్షణ అధికారిగా ఆయన వ్యవహరిస్తున్నారు. లక్ష్మణ్ నాయక్ ఎంపిక పట్ల కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీమతి కె,విజయలక్ష్మి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## రంగశాయిపేటలో నేతాజీ జయంతి వేడుకలు



**వరంగల్, జనవరి 23 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్లో గురువారం కాపు వాడలోని సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంతమోహన్, సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతం మోహన్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు పరికిపండ్ల ఈశ్వరయ్య షేర్ల మహేందర్ గంద్రతి మల్లికార్జున్ దేవులపల్లి వెంకన్న శంకేసి రాధిక కవిత చెట్ల రమ్యశ్రీ శంకేసి కుమారస్వామి తదితరులు పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీమాబాద్ లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి వరంగల్ జిల్లా బిజెపి నాయకులు కర్నే రవీందర్ వేడుకల్లో పాల్గొన్నారు.

## పిఎంసి 25వ డివిజన్ లో వార్డుసభ

### ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి

### కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



**మేడిపల్లి, జనవరి 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన వార్డ్ సభ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ కార్డు అర్హులైన జాబితా ను ప్రకటించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అర్హత వున్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం వార్డ్ సభలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఇంకా అర్హత కలిగిన వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ వాసులు మహిళలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**విశాఖపట్నం, జనవరి 23 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి లోక్ సభ సభ్యులు భరత్ కేక్ కట్ చేశారు. అనంత దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ రాజు సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.

# బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- పార్టీలకు అతీతంగా ఇండ్ల కేటాయింపు
- నేరేడి గుంటలో పి హెచ్ సి ఏర్పాటు చేస్తా
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





**సంగారెడ్డి, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేయాలని, పార్టీలకు అతి తంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించానున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహ పేర్కొన్నారు. గురువారం అందోల్ నియోజకవర్గం నేరడి గుంటలో గ్రామ సభలో జిల్లా కలెక్టర్ వాల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చెంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. 1994 లో పేదల సంక్షేమం కోసం ఐదు ఎకరాలు కొనుగోలు చేసిన భూమిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేటాయిస్తూన్నామని తెలిపారు. త్వరలోనే శంకుస్థాపన చేస్తానన్నారు. ఈ భూమిని సర్వే జరిపి కాలనీ ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించిన మంత్రి ఆదేశించారు. ఇండ్లు లేని వారికీ స్థలాలు కల్పించాలని ప్రజలు కోరారు. ఆ భూమి తో పాటు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టు కొని పి హెచ్ సి ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి తెలియజేయడంతో నేరడి గుంట ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భూమిని సర్వే జరిపించి లేఅవుట్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని, గ్రామంలోని నిరుపేద లబ్ధిదారులను ఇండ్ల స్థలాలు పంపిణీ కోసం ఎంపిక చేయాలని మంత్రి ఆందోల్ ఆర్డీవో పాండును ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన రోజే నేరేడిగుంట గ్రామానికి పీహెచ్ సి కి భూమిపూజ చేస్తానన్నారు. నేరేడు గుంట నుంచి బ్రాహ్మణ పల్లికి కొత్త రోడ్డు, నేరేడుగుంట నుంచి ఎర్రారం వరకు రోడ్డు వెయిస్తామని హామీనిచ్చారు. రాజకీయలకు తావు లేకుండా అన్ని పార్టీలకతీతంగా ఇవ్వనున్నామని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి కి సంక్షేమ పథకాలు చేరేలా ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పిడి హౌసింగ్ చలపతిరావు, అందుల ఆర్డిఓ పాండు, తాసిల్దార్ విష్ణు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని బాగ్ లింగంపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, సభ్యులు కొండారెడ్డి, బాలకృష్ణ, యాదయ్య, రఘునందన్ రెడ్డి, వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు ఆర్ జయదేవ్, స్కైలాబ్ బాబు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు.

*-బాగ్ లింగంపల్లి జనవరి 23 (నిఘా న్యూస్):*

## పేదలందరికీ సంక్షేమ పథకాలు: చైర్ పర్సన్ జయశ్రీ




**పెద్దఅంబర్ పేట్, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం వద్ద వార్డు సభ నిర్వహించారు. సభలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కొత్తగా 45 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు , రేషన్ కార్డు లబ్ధిదారుల పరిశీలన కొత్త 145 రేషన్ కార్డు దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. అర్హులైన పేదవారు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బొర్రా అనురాధ సురేష్, కమిషనర్ రవీందర్ రెడ్డి, మేనేజర్ కిరణ్, నాయకులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మజ్జిగ లక్ష్మారెడ్డి, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే.. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

### ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి




**రామంతపూర్, జనవరి 23 (నిఘా న్యూస్):** విద్యార్థులలో బాల్యం నుండే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండటం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుం దని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి పేర్కొన్నారు. గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు మోటర్ వాహనాల చట్టం ఇతర పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ మీరి ప్రవర్తిస్తే కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. మైనర్లు వాహనాలను నడుపరాదని వాహనాలు నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదాలు జరిగితే, తల్లిదండ్రులతో పాటు నడిపిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోండి

### గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి లక్ష్మణ్



**అంబర్ పేట, జనవరి 23 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని శాంతి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గోల్నాక శాంతి నవయువక సంఘం ఉపాధ్యక్షుడు భూపతి లక్ష్మణ్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతినగర్ వద్ద ప్రధాన రహదారి పక్కన జనవాసాల నడుమ ఓ వ్యక్తి జి ప్లస్ టూ పర్మిషన్ తీసుకొని ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా కమర్షియల్ భవనాన్ని నిర్మిస్తున్నాడని ఆయన తెలిపారు. ఈ విషయమై జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని భూపతి లక్ష్మణ్ ఆరోపించారు. ఈ విషయమై జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేయనట్లు ఆయన తెలిపారు.

## ప్రపంచం భారత్ వైపు చూసేలా చేసిన స్వామి వివేకానంద




- ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఎం.కుమార్
- ముగిసిన స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు

**హైదరాబాద్, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రపంచమంతా భారతదేశం వైపు చూసేలా చేసిన మహోన్నత వ్యక్తి, శక్తి స్వామి వివేకానంద అని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొ.ఎం.కుమార్ అన్నారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ, తెలంగాణ సాహిత్య అకాడమీ భాషా, సంస్కృతిక శాఖ కార్యదర్శి డా.ఎన్.బాలచారి, జాతీయ పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి సలహా దారులు డా.లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ చంద్ జైన్, టీసీసీ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, డాక్టర్ రవితేజ, కుమారి వచన ప్రియా పాటిల్, బత్తుల హేమంత్ పాల్గొని ప్రసంగించారు. ప్రొ.ఎన్.లక్ష్మణ్ నాయక్, డా.జె.అచ్యుతా రెడ్డి దేవి, డా.సారహ నహీద్, తయ్యబా తసీన్, డా.డి.సరిత, డా.కటకం భాస్కర్, ఎడ్ల నారాయణ, ఏ.రాంబాబు, సావిత్రి, సుబేదార్ మణి కిషన్ ముదిరాజ్, శృతికాంత్ భారతి, జి.నవీన్ కుమార్, చంద్రశేఖర్ చంద్రముఖి, భద్రమోని నరేందర్, సరిత నాయుడు లకు జాతీయ ఐక్యత అవార్డు-25 అందజేశారు. దివ్య సల్లాసింగ్, దొండల మహేష్, తేలు పవన్ కుమార్, గోగికల్ బాలాజీ సూర్య వంశీ, ఇందుగవల్లి సూరిబాబు, తేల్ సుధారాణి లకు జాతీయ యువజన అవార్డు ప్రధానం చేశారు.

## బెల్లంకొండలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**బెల్లంకొండ, జనవరి 23 (నిఘా న్యూస్):** బెల్లంకొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లమేకల లక్ష్మీనారాయణ పాల్గొని నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. రాష్ట్ర ఐటీ విద్య మానవ వనరులశాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్నారని యువగళంతో నాటి అరాచక ప్రభుత్వ విధానాలను ఎండగట్టి ప్రజలకు యువతకు అండగా నిలిచి ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో లోకేష్ కీలక పాత్ర పోషించారు. ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నిరంతర కృషిచేస్తున్న నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వర్ల వెంకటేశ్వర్లు పెదకూరపాడు నియోజవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ హనుమంతరావు నాయక్ మండల మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయి పల్నాడు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్చు ఆనంద్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగా రావు రసూల్, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ ,బీసీ నాయకుడు మాజీ ఎంపీటీసీ గుడిసె కొండయ్య కాలగడ్డ మదుమోహన్ బాబు సినియర్ నాయకులు హాసన్ కార్యకర్తలు మహిళలు యువత అభిమానులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో వైద్య విద్యను అభ్యసించాలి

### సీనియర్ రీజినల్ డైరెక్టర్.డా.అనురాధ



**వికారాబాద్, జనవరి 23 (నిఘా న్యూస్):** వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మానవసేవే మాధవ సేవా లక్ష్యంగా వైద్య విద్యను అభ్యసించాలని రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ వెల్లడించారు. మెడిసిన్ వైద్య విద్య సుదీర్ఘకాలం చదవలసి ఉంటుంది కావున దృఢ సంకల్పంతో ఏకాగ్రతతో మెడిసిన్ చదువుకోవాలని, అప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటామని వైద్య విద్యార్థులకు హితబోధ చేశారు. భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ తో కలిసి ప్రభుత్వ వైద్య విద్య కళాశాలను సందర్శించారు. కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మలతో సమావేశమై వైద్య విద్యను అనుసరించి పలు అంశాలపై చర్చించారు. అనంతరం పాలియేటివ్ కేర్ వైద్య విభాగాన్ని సందర్శించి దీర్ఘకాలిక రోగులకు అందుతున్న వైద్య సేవలను అనుసరించి సంబంధిత డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజులపాటు జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై పర్యవేక్షణ చేసి, పరిశీలించిన ఆరోగ్య అంశాలను వివరించారు. తదనంతరం మహావీర్ వైద్య విద్య కళాశాలకు పర్యటించి కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ రెడ్డితో సమావేశమై మహావీర్ ఆస్పత్రిలో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన ప్రజలకు ఉచితంగా మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై అర్హులైన బాలింతలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎప్పటికప్పుడు పంపించే మార్గదర్శకాలను ప్రభుత్వ వైద్య విద్య కళాశాలతో పాటు, ప్రైవేటు వైద్య విద్య కళాశాల వారు సైతం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ వై.పవిత్ర, ఏ.ఓ డాక్టర్ ప్రవీణ్, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి శ్రీనివాస్, ఎన్.సి.డి కోఆర్డినేటర్ రేణు కుమార్, జయరాం, జిల్లా ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.


## మూడో సారి.. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా శ్రీలత నాయక్



**మేడిపల్లి, జనవరి 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మూడవసారి శ్రీలత నాయక్ ఎంపికయ్యారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ప్రజా నేతగా మహిళా నేత శ్రీలత నాయక్ పోరాడుతున్నారు. ఆమె ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని ఆమెకున్న ధైర్యాన్ని చూసి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలత నాయక్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సహకారంతో మరింత కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి తోడ్పాటు అందించిన పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివ, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ తెలిసేలా కృషి చేస్తానని అన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు


### కండువా కప్పి ఆహ్వానించిన తమ్మా వెంగళ రెడ్డి



**బెల్లంకొండ, జనవరి 23 (నిఘా న్యూస్):** చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన జూలకంటి సుప్రియ రెడ్డి, బెల్లంకొండ మండల అధ్యక్షులు ఓర్చు రాజు, సత్యనారాయణ చారి, బండారు బుచ్చమ్మ ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ తమ్మా వెంగళ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల అధ్యక్షులు దమ్మాలపాటి వెంకట శ్రీనివాసరావు, నారు శ్రీనివాసరెడ్డి కామేశ్వర చారి, ఉప్పు వీరస్వామి, కృష్ణ, గొర్రె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి

### నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి



**నాగారం, జనవరి 23 (నిఘా న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జనవరి 26 నుండి ప్రారంభించే సంక్షేమ పథకాల లో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల గురించి 13,14,15,16,17,మరియు 18వ వార్డులో వార్డు సభలు నిర్వహించమైనదితెలిపారు. 14, 17 వ వార్డులో జరిగిన వార్డుసభలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని ప్రభుత్వంను కోరారు. వార్డుల వారీగా అర్హుల జాబితాపై అభ్యంతరాలు పట్ల వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంజూరు జాబితాలో పేరు రాని వారు వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్ర శేఖర్, డి.ఈ రఘు, వార్డు కౌన్సిలర్స్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడిలో పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

### అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి




**పెదపూడి, జనవరి 23 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పైన-చింతపల్లి లాకుల వరకు బి.టి.రోడ్లకు శంకుస్థాపన, గోకులంను ప్రారంభించిన శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు ఉన్న సంగతే గత ప్రభుత్వం మరచి పోయిందని దానికి ఉదాహరణ ఈ గుంతలు పడ్డ రోడ్లని అందుకే ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మత్తులు, సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందని అందులో భాగంగా పైన నుండి చింతపల్లి లాకుల వరకు 60 లక్షల రూపాయలు ఎం జి ఎన్ ఆర్ జి ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా పాడి రైతులకు పశు వులకు కావలసిన నీడనిచ్చేందుకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ గోకులాలు నిర్మించడం జరుగుతుందని అందులో భాగంగా గోకులం ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి మండలం ఎన్డీఏ నాయకులు తెలుగు మహిళలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 8,9, 27 వ డివిజన్లలో.. సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**బాలాపూర్, జనవరి 22 (నిఘా న్యూస్):** బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8,9,27 వ డివిజన్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ చిగురింత పారిజాత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గూడపు ఇంద్రసేన, సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్ నాయకులు మరి హనుమంత రెడ్డి, కందాడి శ్రీరామ్ రెడ్డి, పెత్తుల ఆనంద్ రెడ్డి, బంగారి అశోక్, శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని



**నకిరేకల్, జనవరి 23 (నిఘా న్యూస్):** నల్లగొండ జిల్లా నకిరేకల్ లో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె అన్నారు.

## పోతుగల్ లో నేతాజీ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, జనవరి 23 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నేతాజీ యూత్ ప్రెసిడెంట్ అక్కరాజు పర్శరాములు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తోట ధర్మేందర్, పెద్దిగారి శ్రీనివాస్ కోల కృష్ణ లు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర సమరయోధుడు సాయుధ పోరాట యోధుడు జయంతి తప్ప వర్ధంతి లేని గొప్ప నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలియజేశారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ ప్రెసిడెంట్ అక్కరాజు పరుశు రాములు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని రాజు బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బాల్ నర్సు సుధాకర్ రావు ఎన్నారై జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు పెద్దిగారి శ్రీనివాస్ కోల కృష్ణ వరి వెంకటేష్ విశ్వనాథం వెంకన్న సజ్జు సంతోష్ చీకటి మహేష్ శంకర్ కనుకయ్య విద్యాధర్ శ్రీనివాస్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాటతప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- అర్హులందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి



**మేడ్చల్, జనవరి 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి ఆధ్వర్యంలో 20వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ నిర్వహించడం జరిగినది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పని నాయకుడని నిరూపించుకున్నారని కొనియాడారు. వార్డు సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. ప్రజా పాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వార భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించనుందని, ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయనుందని తెలిపారు. రైతు భరోసా ద్వార ప్రతి సంవత్సరం వ్యవసాయ యోగ్యమైన అన్నీ భూములకు ఎకరాకు రూ.12 వేలు ఇవ్వనుందని, రైతులందరు ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులలో మార్పులకు ధరఖాస్తులు స్వీకరించనున్నామని అన్నారు. అర్హులందరు ఈ సంక్షేమ పథకాలకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకతతో జరగాలనే ఉద్దేశ్యంతో వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, ఆర్ ఓ హర్షద్ అహ్మెద్, కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, మల్లికార్జున్ స్వామి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని జూనియర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా డిఐఈఓ వెంక్య నాయక్ కు ఫిర్యాదు
- ఏఐఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కన్వీనర్ శ్రీకాంత్



**శేరిలింగంపల్లి, జనవరి 23 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి మండల ప్రాంతంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న జూనియర్ కాలేజీలకు ఇంటర్మీడియట్ విద్యా మండలి నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కన్వీనర్ శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు పల్లె మురళితో కలిసి రంగారెడ్డి జిల్లా డిఐఈఓకు వెంక్య నాయక్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మొదట్లో తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్స్ తీసుకొని క్లాసులు నిర్వహిస్తున్నారు. కానీ పరీక్షలు దగ్గరికి వస్తున్న వేళ తల్లి తండ్రులను చదువుతున్న విద్యార్థులకు ఏ కాలేజీ నుండి హాల్ టికెట్ వస్తుందో తెలియదు అసలు హాల్ టికెట్ వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఇలా పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న కాలేజీల వలన అటు తల్లిదండ్రులు ఇటు చదువుతున్న విద్యార్థులు ఇక్కట్ల పాలవుతున్నారు. కాబట్టి ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు విద్యార్థులకు నష్టం జరగకుండా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీలపై చర్య తీసుకోవాలని కోరుతూ డిఐఈఓకు వెంక్య నాయక్ వినతి పత్రం అందజేశారు.

# లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

### విచారణ చేపట్టాలని సిపిఐ పట్టణ కమిటీ డిమాండ్



**వలిగొండ, జనవరి 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అక్రమాలు అవకతవకలు జరిగాయని సిపిఐ వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఆరోపించారు. వలిగొండలో ఇండ్ల కోసం సర్వే చేసిన అధికారులు పూర్తిగా అర్హులని కాకుండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం ఏమిటని బహులాంతస్తులు ఉన్న వారిని ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తూతూ మంత్రంగానే సర్వే చేశామంటే చేశామనే విధంగా అధికారులు వ్యవహరించారని ఇందులో అర్హులైన పేదలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హుల లిస్టు చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందన్నారు. వలిగొండలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిగా అసంబద్ధంగా ఉందని సరైన జవాబుదారీ తనం అధికారుల వద్ద లేదని వెంటనే అర్హులైన వారి జాబితా ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ బొడిగే సుదర్శన్ సలిబద్రి రవీందర్ పారుపల్లి నరసింహ సోప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మాధవిని కిరాతకంగా హత్య చేసిన గురుమూర్తిని శిక్షించాలి


### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐద్వా కార్యదర్శి ఎం.వినోద డిమాండ్



**ఉప్పల్, జనవరి 23 (నిఘా న్యూస్):** మాధవిని చంపి ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్లో ఉడికించిన హతమార్చిన కసాయి కిరాతకుడు గురుమూర్తిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.వినోద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా జిల్లేలగూడ మీర్ పేట్ న్యూ వెంకటేశ్వర కాలనీలో అద్దెకు ఉంటున్న మాధవి భర్త గురుమూర్తి. వీరికి ఇద్దరు పిల్లలు పాప బాబు అతనికి ఇద్దరు పిల్లలు కూడా గుర్తు రాలే ఉన్మాదాన్ని పెంచుకున్నాడు. పిల్లలకు తల్లి లేకుండా చేసిన ఇలాంటి దుర్మార్గు లను శిక్షించాలని కోరారు. బయట పని దగ్గర భద్రత లేదు కానీ ఇంట్లోనే భద్రత లేదనేది ఇప్పుడే తెలిసిందని స్పష్టం చేశారు. సర్వం వదిలి భర్తని నమ్ముకుని పెళ్లి చేసుకొని ఇంట్లోకి వచ్చిన మహిళని ఇంత క్రూరత్వంతో ఆమెను చంపి తలని కాల్చిడం ముక్కలు ముక్కలుగా నరికి కుక్కర్లో పెట్టి ఉడికించి మళ్లీ ఎండబెట్టి పొడిచేసి చెరువులో కలిపి డ్రైనేజీ లో కల్పడం ఇంత సైకోని ఎలా భరించిందోనని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు ఇది చూసి భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వెంటనే చర్యలు చేపట్టాలి పకడ్బందీగా తీసుకుని ఇలాంటి ఘోరమైన హత్య ఎక్కడ చూడలేదు. వెంటనే సీరియస్ చర్యలు తీసుకోవాలని, ఆ పిల్లల చదువులు బాగుగొలకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని ఐద్వా నాయకురాలు విజ్ఞప్తి చేశారు.దేశ వ్యాప్తంగా హత్యలు అత్యాచారాలతో అనేకమంది మహిళలు చనిపోతున్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళల మరణాలు ఆపడం లేదు. వీటిని అరికట్టాలని నియంత్రించాలని ఈ మరణాలకు కారణం మద్యం డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు వీటిని సేవించి సైకోలవుతున్నారు. వీటిని సీరియస్ గా చర్యలు తీసుకొని అరికట్టాలని ఐద్వా డిమాండ్ చేస్తుంది.

## పలమనేరు గురుకుల పాఠశాలలో సామాజిక తనిఖీలు





**పలమనేరు, జనవరి 23 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పలమనేరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రిసోర్స్ పర్సన్లు హనుమంత రాయప్ప, కృష్ణమూర్తి, మల్లికార్జున సోమవారం నుండి బుధవారం వరకు అనగా మూడు రోజులు సామాజిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా తరగతుల నిర్వహణ విద్యార్థుల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, విద్యా ప్రగతి, భోజనం,వసతి తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ ప్రశాంతి ఆధ్వర్యంలో పాఠశాల రికార్డులను, విద్యార్థుల హాజరు పట్టిలను పరిశీలించారు.పీఎం శ్రీ లో భాగంగా పాఠశాలకు చెందిన ఆర్థిక లావాదేవీల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రశాంతి మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో భాగంగా పాఠశాల ఉదయం అసెంబ్లీ ప్రారంభం నుంచి తరగతుల నిర్వహణ ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల క్రమశిక్షణ మధ్యాహ్నం భోజనశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి రిసోర్స్ పర్సన్ హనుమంతరాయప్ప సంతృప్తి వ్యక్తం చేశారని ప్రిన్సిపల్ తెలిపారు. అంతేకాకుండా స్థానికంగా నివసించే విద్యార్థుల తల్లిదండ్రులతో గ్రామసభ నిర్వహించి విద్యార్థుల ప్రగతి, ఆరోగ్యం,పాఠశాల పనితీరును గురించి వారితో మాట్లాడారు. గత సంవత్సరం పదో తరగతి, ఇంటర్ లో సాధించిన ఉత్తీర్ణత, ఆటల పోటీల్లో సాధించిన విజయాలు,సైన్స్ ప్రాజెక్ట్ లో విద్యార్థులు ప్రదర్శించిన పనితీరును రిసోర్స్ పర్సన్స్ ప్రశంసించారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరంలో సబ్ జోన్ బాల బాలికల ఆటల పోటీలు



**గన్నవరం, జనవరి 23 (నిఘా న్యూస్):** సబ్ జోన్ బాల బాలికల ఆటల పోటీల నిర్వహణకు సంబంధించి గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో కృష్ణా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి, సమన్వయ కర్త సి.హెచ్.చంద్ర శేఖరరావు ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. సబ్ జోన్ బాలుర ఆటల పోటీలను ఈ నెల 24వ, 25వ తేదీలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు సమావేశం అనంతరం సబ్ జోన్ కార్యదర్శి యస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సబ్ జోన్ పోటీల్లో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, త్రో బాల్, బాల్ బాడ్మింటన్, షటిల్ బాడ్మింటన్, టెన్నికాయిట్, సాఫ్ట్ బాల్ మొదలైన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా శుక్రవారం (24వ తేదీ) సీనియర్ బాలురకు, శనివారం జూనియర్ బాలురకు పోటీలు జరుగుతాయని అలాగే బాలికల సబ్ జోన్ ఫిబ్రవరి 3వ తేదీన జరుగుతాయని సబ్ జోన్ కార్యదర్శి యస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9గంటలకు తప్పని సరిగా హాజరు కావాలని వ్యాయామ ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ జోన్ అధ్యక్ష కార్యదర్సులు పి.వెంకటేశ్వరావు, యస్.వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులు బి.ఎస్.రామచంద్రుడు, జి.కృష్ణ ప్రియ, సలహాదారులు యస్. సుబ్బారావు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, తదితరులు హాజరైనారు.


## బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించండి

### తల్లిదండ్రులకు ప్రధాన ఉపాధ్యాయుల సూచన



**ముస్తాబాద్, జనవరి 23 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురభి రాధా కిషన్ రావు ఆధ్వర్యంలో బడి మానేసిన పిల్లల కోసం, మధ్య మధ్యలో బడికి రాని పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల ఇండ్లలోకి వెళ్ళి, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు తీసుకు రావడం జరిగిందని ఎవరైతే పదవ తరగతి విద్యార్థులు సరిగా రావడం లేదో వారింటికి కూడా వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినామని ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావు తెలిపారు. పాఠశాలకు క్రమం తప్పకుండా పంపవలసిందిగా కోరారు. పల్లె మీద, వడ్డెర కాలని, ఎస్సీ కాలనీ నుండి ఎక్కువమంది విద్యార్థులను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి, కృష్ణమాచారి, సిఆర్పి రాజు పాఠశాల శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ గూడ వార్డు సభలో బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు



**అమీన్ పూర్, జనవరి 23 (నిఘా న్యూస్):** అమీన్పూర్ మున్సిపాలిటీలోని పటేల్ గూడా గ్రామంలో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ పాల్గొన్ని ప్రజా సమస్యలపై ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేయకపోవడం పైన ఆయన స్పందించారు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఆసరా పింఛన్లు రైతు భరోసా ఆత్మీయ భరోసా ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వారికి 6 ఆరు గ్యారెంటీలను సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందజేయాలని కోరారు. ఇదివరకే చాలాసార్లు రేషన్ కార్డుల కోసం ఆసరా పింఛన్ కోసం ఇల్లు లేని నిరుపేదలు ఇండ్ల కోసం ఎన్నో దరఖాస్తులు పెట్టుకున్నారు మళ్లీ ఇప్పుడు వార్డు సభలు పెట్టి మళ్లీ దరఖాస్తులు స్వీకరించడం అంటే పేద ప్రజలను స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం మోసం చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఈ పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ ధర్నా కార్యక్రమాలు చేపట్టడానికి కూడా సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి సెక్రటరీ జయ బాలరాజ్ బిజెపి బూత్ అధ్యక్షులు చిన్నారుల శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులు ఈర్ల భాస్కర్ ముదిరాజ్ గులకుంట యాదగిరి ముదిరాజ్ పటేల్ గూడ పెద్దలు రొయ్యల రాజు ముదిరాజ్ చిన్న రొయ్యల గణేష్ ముదిరాజ్ మస్కురి నందా ముదిరాజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమం



**శ్రీశైలం, జనవరి 23 (నిఘా న్యూస్):** శ్రీశైల మహా క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛ సేవా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానము ఈవో ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవస్థానం సిబ్బంది శివసేవకులు కలిసి ఘంటా మఠం, టూరిస్ట్ బస్టాండ్, యాంఫీ థియేటర్ ప్రాంగణాల్లో చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించారు. శ్రీశైలం క్షేత్రంలోని అన్ని ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని ఈవో ఆదేశించారు.

# తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి చేశాను

- బోడుప్పల్ లో తొమ్మిది కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్




**బోడుప్పల్, జనవరి 23 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధిలో అగ్రగామిగా పరుగులు పెడుతుందని కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం కార్పొరేషన్ పరిధిలోని 1,2,3,4,6,7,9,25,26 డివిజన్లలో రూ.9.28. కోట్ల నిధులతో పలు రకాల అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ గా తనకు వచ్చిన తక్కువ సమయంలోనే అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి చేసేందుకు కృషి చేశానని దానికి సహచర కార్పొరేటర్లు సహకారం, అధికారుల తోడ్పాటు మరువలేనిదని అన్నారు. బోడుప్పల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బృహత్తర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్, మున్సిపల్ కమీషనర్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త లక్ష్మి గౌడ్, కొత్త చందర్ గౌడ్, కాటేపల్లి లత, మోదుగు లావణ్య, జక్కా పద్మ, పొద్దుటూరి శోభరాణి వెంకటేష్ గుప్త, కుర్రి శివ శంకర్, కొత్త ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నిరసన సభకు.. 50 డప్పులు అందజేసిన కార్పొరేటర్

## ఈనెల 27 న ఘట్కేసర్ లో సన్నాహక సమావేశం



**బోడుప్పల్, జనవరి 23 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లోఫిబ్రవరి 7 న మాదిగల మహా ప్రదర్శన ప్రిపరేషన్ లో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ మాదిగ మహాశయులకు 50 డప్పులు అందజేసిన 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల ఆనిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగల అభివృద్ధి కోసం, ఏ బి సి డి ఎస్సీ రిజర్వేషన్స్ కోసం కొట్లాడి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఆర్డర్స్ తీసుకురావడం పట్ల మందకృష్ణ మాదిగ వారికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఏడుగురు జడ్జీల ధర్మాసనం, అడ్వకేట్స్ తదితరులకు ప్రత్యేక జై భీములు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల ఘట్కేసర్ లో జరుగుతున్న సన్నాహక సమావేశం, వచ్చేనెల ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరుగుతున్న మాదిగ మహా ప్రదర్శన మీటింగ్ ప్రిపరేషన్ లో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ నుంచి వందలాదిగా ఒక్కొక్కరు ఒక డప్పుతో బయలుదేరి వెళ్లాలనే నినాదంలో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ, శ్రీకాంత్ సంప్రదించడం జరిగిందని, వారి కోరిక మేరకు కార్పొరేషన్ కమిటీకి 50 డప్పులు అందించడం జరిగిందని తెలియజేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి మాదిగ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, బిజినెస్ మెన్, ఉద్యోగులు, యువత, మహిళ మణులు ప్రతి ఒక్కరూ వేలాదిగా తరలివచ్చి ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోపు రాము, ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మైసగల్ల శివ, శ్రీకాంత్, నాయకులు దర్శన్, వెంకట్, మల్లిపాక శంకర్, రోహిత్ తదితరులు హాజరయ్యారు.

# అర్హత కలిగిన.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామసభలు
- ఇంటింటికి ఇందిరమ్మ పథకం
- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, జనవరి 23 (నిఘా న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిచ్చిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెబ్బేరు మండలం పెంచికలపాడు, యాపర్ల గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు రైతు భరోసా లాంటి పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరు గ్రామ సభలో పాల్గొని ప్రభుత్వ ఫలాలను పొందాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క లబ్ధిదారులు కూడా మిస్ కాకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా యాపర్ల గ్రామంలోని ఆలయం ముందు ఏర్పాట్లు చేసిన హైమాస్ట్ లైట్లు ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యం

## రాయవరం వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కళాశాల



**రాయవరం, జనవరి 23 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఏ పి ఎస్ ఎస్ డి సి వారి ఆధ్వర్యంలో గురువారం మినీ జాబ్ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 37 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారి లో 14 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఎంపిక అయ్యారని వి ఎస్ ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ చైర్మన్ మల్లిడి శేషవేణి తెలిపారు. ఈ సందర్భంగా మల్లిడి శేషవేణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి ఉద్యోగం కలిపించే విధంగా డిగ్రీ మొదటి సంవత్సరం నుండి ప్రత్యేక ప్రణాళిక ధ్వారా విద్యార్థులకు ఉద్యోగానికి కావలిసిన నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కళాశాల ప్రధాన లక్ష్యం విద్యార్థులందరికీ పూర్తి స్థాయి ఉద్యోగావకాశాలు కల్పించడమే. కేవలం సాంకేతిక నైపుణ్యాలు నేర్పడం మాత్రమే కాకుండా తమ. భవిష్యత్తు నిర్మించుకోవడానికి కావలసిన మార్గదర్శకత్వాన్ని అందించడంలో నిబద్ధతతో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లిడి సతీష్ రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కోఆర్డినేటర్లు వినోద్ కుమార్, రఘు వర్మ, టి.సుబ్బి రెడ్డి అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# రామన్నపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- అతిథులుగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం




**వలిగొండ, జనవరి 23 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో గురువారం వలిగొండ, రామన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై పాలకమండలి పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని పాలక మండలిచే ప్రమాణ స్వీకారం పాల్గొని ఆయన మాట్లాడుతూ వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ వైస్ చైర్మన్ సిరిగిరి మల్లారెడ్డి, పాలకమండలి సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం చేసిన పాలక మండలికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నుండి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఎవరు ఏ పథకం రాలేదని నిరాశ చెందవద్దని దశలవారీగా అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందజేస్తామని ఆయన అన్నారు. పాలకమండలి పదవీ ప్రమాణం శ్రీకారం చేసిన వారికి కావాల్సిన రెండు కోట్ల నిధులను పాలకమండలి చైర్మన్ అడగగా ఈ సభాముఖంగా రెండు కోట్ల నిధులను విడుదల చేస్తున్నానని ఆయన పాలక మండలికి హామీ ఇచ్చారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి



## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, జనవరి 23 (నిఘా న్యూస్):** పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం మక్తల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా టూడీ, త్రీడీ యానిమేషన్, క్యూఆర్ కోడ్ కలిగిన డిజిటల్ స్టడి మెటీరియల్ ను మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి సహకారంతో రూపొందించగా ఆ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుతో కలిసి స్టడీ మెటీరియల్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ను స్థానిక ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో తయారు చేయడం ఏంతో గొప్ప విషయమని అన్నారు. నూతన సాంకేతికతో తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను ప్రతీ విద్యార్థి ఉపయోగించుకుని పదో తరగతిలో మాంచి మార్కులు సాధించి, మెటీరియల్ అందించిన స్థానిక ఎమ్మెల్యేకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు, మరీ ముఖ్యంగా నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లా ర్యాంకు రాష్ట్రంలోనే పదో స్థానంలో నిలించిందని, ఈ సారి కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా ర్యాంకును మరింత పై స్థాయికి పెంచాలని కలెక్టర్ సూచించారు.

# శ్రీరంగవరం గ్రామసభలో గందరగోళం




**మేడ్చల్, జనవరి 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామం లో గురువారం జరిగినటువంటి గ్రామసభ గందరగోళ పరిస్థితుల వల్ల అధికారులు మధ్యలోనే ఆపి వెళ్లిపోవాల్సి వచ్చింది. గ్రామసభ ప్రారంభం కాగానే వివిధ శాఖల అధికారులు ఇందిరమ్మ ఇల్లు, కొత్తరేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబంధించిన పేర్లు చదవగానే ప్రజలు మూకుమ్మడి గా వేదిక వద్దకు వెళ్లి అధికారులను నిలదీస్తూ పేర్లు ఎవరు ఫైనల్ చేశారు, ఏ విధంగా చేశారు. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు వచ్చాయని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ముందే అరుపులు కేకలతో రసా భసా చేశారు. అధికారులు లిస్టులో పేర్లు రానివారు మళ్ళీ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చెప్తూ వెళ్లిపోవడంతో పోయిన జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అన్ని హామీలు గుప్పించి ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు తీసుకున్నారు. ఈ జనవరిలో మళ్ళీ కొత్తగా దరఖాస్తులు తీసుకొంటూ జిరాక్స్ వాళ్ళని బ్రతికిస్తున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. గ్రామ కార్యదర్శి కొత్తగా అప్లికేషన్ లు ఇవ్వాలని బ్రతిమిలాడుతూ చెప్పడంతో కొంతవరకు గొడవ సద్దు మణిగింది. అయితే మంతెన ఇన్ఫ్రా వారు గ్రామ వ్యవసాయ రైతులకు, అటుగా వెళ్లే రోజువారీ కూలీలకు, పశువుల కాపరులకు ఎలాంటి దారి లేకుండా ఉన్నటువంటి దారిని మూసివేసి దాదాపు 40 ఎకరాల వ్యవసాయ భూమిని ఫార్మ్ లే అవుట్ పేరుతో ప్రభుత్వానికి ఎలాంటి టాక్స్ లు చెల్లించకుండా గ్రామ పంచాయతీ వారి అనుమతి కూడా లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారి భూములను వ్యవసాయ భూములుగానే చూపించడం శోచనీయమని మండల బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ పోచయ్య ముదిరాజ్ అధికారులకు తెలిపారు. అట్టి భూములను తిరిగి పరిశీలిస్తామని అధికారులు తెలిపారు.

# నేడు రాష్ట్ర కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్స్

- జనవరి 26న క్రికెట్ టోర్నమెంట్స్ ఫైనల్
- ఫైనల్ విజేతలకు మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా బహుమతులు



**వరంగల్, జనవరి 23 (నిఘా న్యూస్):** కేపీఎల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ రామస్వామి దేవస్థాన గ్రౌండ్లో డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్స్ ని గత 15 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు క్లాసిక్ క్రికెట్ క్లబ్ చైర్మన్ ఎం.అక్తర్ తెలియపరిచారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వివిధ జిల్లా నుంచి 32 జట్లు ఈ పోటీలలో పాల్గొన్నట్టు వారు తెలిపారు. శుక్రవారం జరగబోయే రెండు సెమి ఫైనల్ మ్యాచ్ మొదటి సెమీఫైనల్ మహబూబాబాద్ జిల్లా, హనుమకొండ జిల్లా మధ్య పోటీ జరగను రెండవ సెమీఫైనల్ జమ్మికుంట, వరంగల్ జట్ల మధ్య పోటీ జరుగుతుందని చైర్మన్ ఎం.అక్తర్ తెలిపారు ఇందులో గెలుపొందిన జట్లకు 26 జనవరి ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ కి వెళ్తారని తెలిపారు ఫైనల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా విజేతలకు మొదటి బహుమతి కప్పు, 70 వేల రూపాయల నగదు, బహుమతి రెండవ బహుమతి కప్పు 30 వేల రూపాయల నగదు మూడో బహుమతి కప్పు 15 వేల రూపాయల నగదు నాలుగో బహుమతి కప్పు 10 వేల రూపాయలు నగదు అందజేస్తారని తెలియపరిచారు. ఫైనల్ మ్యాచ్ రోజు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మ్యాచ్ అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు క్లాసిక్ క్రికెట్ క్లబ్ చైర్మన్ ఇనైతుల బేగ్ అక్తర్ తెలిపారు.

# ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి రాలేదా కాటా..?

- దమ్ముంటే నేరుగా ఎదురుకో.. కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యం
- తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు
- ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు
- పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్‌చెరు, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రజలు రెండుసార్లు చీకొట్టినా బుద్ధి మారకుండా తిరిగి నియోజకవర్గంలో శిఖండి రాజకీయాలు చేస్తూ వ్యక్తిగత దాడులకు పాల్పడడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ కు సూచించారు. గురువారం పటాన్చెరువు పట్టణంలోని క్యాంపు కార్యాలయంపై కాటా శ్రీనివాస్ గౌడ్ వర్గానికి సంబంధించిన వ్యక్తులు దాడి ఘటనను నిరసిస్తూ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడారు. ఎమ్మెల్యే నివాసం ఉండే క్యాంపు కార్యాలయం పై కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం లాంటిదన్నారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ప్రజల హృదయాలను గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ కి అమీన్పూర్ సర్పంచ్ గా ప్రజలు అవకాశం అందిస్తే నిధులు పక్క దారి పట్టించి జైలు పాలు కావడంతో పాటు, రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి దారుణ ఓటమికి గురైన వ్యక్తులు నేడు తనపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుగా ఉందన్నారు. తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి నీచ రాజకీయాలను చూడలేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ ప్రకారం మాత్రమే ఆహ్వానాలు అందజేశారు తప్ప పార్టీలకు అనుగుణంగా నిర్వహించడం జరుగుతుందా అని ప్రశ్నించారు. తమ కార్యకర్తలు ప్రతిఘటిస్తే పరిస్థితులు ఎలా ఉండేవని ప్రశ్నించారు. తన కార్యకర్తలు తమ మీద ఒత్తిడి చేసిన నేను వాళ్ళను కంట్రోల్ చేసుకుంటూ అక్కడికి ఎవరిని రాకుండా ఎలాంటి హింస వాతావరణం చోటు చేసుకోకుండా నియంత్రించానని వెల్లడించారు. ఇలాంటి దాడుల సంస్కృతి పటాన్ చెరు ప్రాంతంలో ఇప్పటివరకు లేదని తమ ఓపికను పరీక్షిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం చేస్తే చూస్తూ ఊరుకోబోమని అందుకు తగ్గ మూల్యం చెల్లిస్తామని తీవ్రంగా రియాక్టయ్యారు. క్యాంపు ఆఫీసుపై దాడి చేసిన దుండగులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వారి పై కేసు లు నమోదు చేసి జైలుకు పంపాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే ఐ జి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సైతం ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.



మాజీ రాజ్యసభ సభ్యుడు, సి.ఎఫ్.ఐ చైర్మన్ వి. హనుమంతరావు ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో 47 ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ అండర్ 19, 20 20 లీగ్ క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ , క్వాటర్ ఫైనల్ మ్యాచ్ ,శ్రీలంక వర్సెస్ తమిళనాడు మధ్య జరిగింది. ఈ మ్యాచ్ కి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి. ఎఫ్ .ఐ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, సి ఎఫ్ ఐ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ పాషా, సి ఎఫ్ ఐ సెక్రటరీ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, జనవరి 23(నిఘా న్యూస్)

## మియాపూర్‌లో సినీ దర్శకుడు అదృశ్యం



**శేరిలింగంపల్లి, జనవరి 23 (నిఘా న్యూస్):** మియాపూర్ లో నివాసం ఉండే ఓ సినీ దర్శకుడు అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీ యస్వీ హెచ్ ప్లాజాలో నివాసం ఉంటున్న ఓంరమేష్ కృష్ణ (46) సినీపరిశ్రమలో దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్ళారు . అయితే అతను తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య , కుటుంబ సభ్యులు అతని కోసం ఎంత వెతికినా అతని జాడ దొరకలేదు. అతని భార్య శ్రీదేవి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## చోరీ కేసులో భర్తను తీసుకెళ్లారని... మనస్తాపంతో తల్లి ఇద్దరు కుమార్తెల ఆత్మహత్య







**మధిర, జనవరి 23(నిఘా న్యూస్):** ఓ చోరీ కేసులో భర్తను పోలీసులు తీసుకెళ్లారనే అవమాన భారంతో మహిళ తన ఇద్దరు పిల్లలకు ఉరేసి, తానూ ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలంలో గురువారం చోటు చేసుకుంది. నిదానపురం గ్రామానికి చెందిన షేక్ బాజీ, ప్రెజా ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు మొహాక్ (4)మొహరన్(3). ఐదు నెలల క్రితం వరకు బాజీ కుటుంబంతో కలిసి ఖమ్మంలో బైక్ మెకానిక్‌గా పనిచేసేవాడు. ఇదే సమయంలో బాజీపై కొంతకాలం క్రితం పలు పోలీస్ స్టేషన్లలో బైక్,చైన్ స్నాచింగ్ దొంగతనాల కేసులు నమోదయ్యాయి. గతంలో పోలీసులు ఇతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు.బుధవారం సాయంత్రం ఇద్దరు పోలీసులు బాజీ వద్ద ఓ బైక్ తాళం తీసుకుని వెళ్లారు.గురువారం మళ్లీ వచ్చి అతణ్ణి కూడా తీసుకెళ్లారు.ఈ సమయంలో పోలీసులు వారి ఇంటిని కూడా తనిఖీలు చేశారు.బాజీ భార్య ప్రెజా, అతని తండ్రిని పలు ప్రశ్నలు అడిగారు. తరువాత తండ్రి బయటకు వెళ్లిన తరువాత ప్రెజా ఇద్దరు పిల్లలను ఇంట్లో రేకుల కడ్డీలకు ఉరేసి చంపి, తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గమనించన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వైరా ఏసీపీ రెహమాన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనపై మధిర రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రేవంత్ ఫోటో పెట్టని ఎమ్మెల్యే మాకొద్దు

- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయాలి
- పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తున్నాడంటూ ఆవేదన
- క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫోటో తీసేసి ముఖ్యమంత్రి ఫోటో పెట్టిన కాంగ్రెస్
- పటాన్ చెరు జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**పటాన్‌చెరు, జనవరి23 (నిఘా న్యూస్):** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన సంఘటనను నిరసిస్తూ, నిఖార్సైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిరసనకు దిగారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పటాన్ చెరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి డౌన్ డౌన్, సేవ్ కాంగ్రెస్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పట్టించుకోవడం లేదని, అన్నింటిలో బీఆర్ఎస్ నాయకులను ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆరోపంచారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలో దూసుకెళ్తున్న కార్యకర్తలను





పోలీసులు అడ్డుకున్నారు. అయినప్పటికీ పలువురు కార్యకర్తలు లోపలికి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను పెట్టారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రజాపతినిధులు, నాయకులను నిర్లక్ష్యం చేస్తూ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం సైతం ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఎందుకు పెట్టడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బొల్లారం మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. పనులు పూర్తికాక ముందే హడావుడి చేసి ప్రారంభోత్సవాలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటూ పార్టీ అసలైన నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.

# కాంగ్రెస్‌పై తిరగబడే రోజులు దగ్గర పడ్డాయి

- ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో పేదలకు అన్యాయం
- తుక్కుగూడ మున్సిపల్ కౌన్సిలర్ రవి నాయక్




**మహేశ్వరం, జనవరి 23(నిఘా న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో పేదలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకే లబ్ధి జరుగుతుందని కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ తుక్కుగూడ టౌన్ 10వ వార్డులో జరిగిన ప్రజా పాలన వార్డు సభకు హాజరైన కౌన్సిలర్ రవి నాయక్ ప్రజా పాలనలో అప్లై చేసుకున్న ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు బంధు ఎవరెవరికి వచ్చాయో ఎంతమంది అప్లై చేసుకున్నారు. ఎంతమందికి వచ్చాయో అందరి పేర్లని పరిశీలించారు. ప్రజా పాలన ప్రోగ్రాంలో రాయించిన అర్హుల అందరి పేర్లు రాకుండా కేవలం 25 శాతం పేర్లే రావడం దాంట్లో 10 శాతం కాంగ్రెస్ నాయకుల పేర్లే రావడం ఆ నాయకులకే కమిటీలో నంబర్ గా పెట్టడం దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని తెలియజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలందరి కోసం పనిచేస్తే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత పార్టీ లీడర్ల కోసమే పనిచేస్తుందని స్పెషల్ అధికారులుగా వచ్చిన అధికారులను కౌన్సిలర్ రవి నాయక్ నిలదీశారు .ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి కార్యక్రమంలో బీసీ ఎస్టీ ఎస్సీ జనరల్ క్యాటగిరి నుండి ఒక్కొక్కరిగా ప్రజలకు ఈ కమిటీలో నంబర్ గా పెట్టాలి కానీ కాంగ్రెస్ పార్టీ లీడర్లకు ఎలా ఈ కమిటీలలో నంబర్లుగా పెడతారు అని కౌన్సిలర్ రవి నాయక్ ప్రశ్నించారు. ఇది పై నుంచి వచ్చిన పేర్లు మాకు తెలియదని అధికారులు చెప్పడంతో ఈ ప్రభుత్వం తన సొంత లీడర్ల కోసం తప్ప ప్రజల కోసం పనిచేస్తలేదని అర్థమవుతుందన్నారు. మంకాల్ రెవెన్యూలో రైతుబంధు తీసుకుంటున్న 600 నుంచి 700 ఎకరాలకు రైతుబంధు రాకుండా తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కౌన్సిలర్ రవి నాయక్ తెలిపారు.

# పోలీసులకు సవాలుగా మారిన మాధవి హత్య కేసు

- భార్యను చంపి ముక్కలు చేసి కుక్కర్లో ఉడకపెట్టి పౌడర్ గా మార్చిన సైకో
- తానే హత్య చేశానని ఒప్పుకున్న భర్త
- ఆధారాల కోసం ముమ్మర ప్రయత్నాలు



**బాలాపూర్, జనవరి 23 (నిఘా న్యూస్):** భార్యపై అనుమానంతో భార్యని హత్య చేసి ముక్కలుగా నరికి ఉడకపెట్టి పొడి చేసి చెరువులో పడేసిన ఘటన వైరల్ అవుతున్న విషయం అందరికి విధితమే. హత్య వివరాలు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు దొరకక మీర్పేట్ పోలీసులకు సవాల్ గా మారింది. పోలీసుల ముందే భార్యను హత్య చేసినట్లు ఒప్పుకున్న గురుమూర్తి, ఏ విధంగా హత్య చేశాడు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగానే మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల గూడ వెంకటేశ్వర కాలనీలో బాధితురాలి నివాసంలో ఆధారాల కోసం మీర్పేట్ సిఐ నాగరాజు తన బృందంతో కలిసి క్షుణంగా పరిశీలించారు. కానీ ఇంట్లో ఎలాంటి రక్తం మరకలు కానీ ఎలాంటి ఆనవాళ్ళు లేకపోవడంతో వంట గదిలో కుక్కర్లో కూడా పోలీసులకు ఏమాత్రం హత్య ఆనవాళ్ళు మాత్రం దొరకలేదు. అదేవిధంగా జిల్లెలగూడలోని చందన చెరువులో కూడా క్లూస్ టీంతో గాలింపు చర్యలు చేపట్టారు. అక్కడ కూడా ఎలాంటి ఆధారాలు దొరకక పోవడంతో విచారణ మరింత వేగవంతంగా చేపడుతున్నారు. విచారణలో భార్యను తానే చంపానని గురుమూర్తి ఒప్పుకున్నట్లుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. కానీ ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఇది పోలీసులకు సవాలుగా మారింది. లోతుగా విచారణ చేపట్టి త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## వార్డు సభలు స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి



**బాలాపూర్, జనవరి 23 (నిఘా న్యూస్):** ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేక వ్యతిరేకత మొదలైందని, ప్రజా పాలన వార్డు సభలు కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్ లలో సుమారు 4 కోట్ల 42 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు ఎక్కడ పోయాయని, ఒక్కొక్కరు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని నిలదీశారు. రేవంత్ సర్కారుకు మతిపరవు ఉన్నట్టుందని అందుకే దరఖాస్తు చేసుకున్న వారికి మళ్ళీ మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అంటున్నారని అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 1, 2,3,4,15,16, 20,39,40,41 డివిజన్లలో ప్రారంభించిన పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గ దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సునీత వివిధ పార్టీల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం... ఆటోలో ఎల్ఈడి టీవీ ఫ్యాన్

గర్భిణీలు వికలాంగులు, వృద్ధులకు ఉచిత ప్రయాణం


ఉపాధి కోసం టివి ఏర్పాటు చేశానన్న ఆటో డ్రైవర్ రజినీకాంత్





**అశ్వారావుపేట, జనవరి 23 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట పట్టణానికి చెందిన రజినీకాంత్ అనే ఆటో డ్రైవర్ బాగా ఆలోచించి, ప్రయాణికులను ఆకర్షించడానికి, తన జీవనోపాధి కోసం తన ఆటోలో ఒక చిన్న ఎల్ఈడి టీవీ ని ఒక మినీ ఫ్యాన్ ను మంచి సౌండ్ సిస్టం ఏర్పాటు చేశాడు. పట్టణం నుండి పల్లె ప్రాంతాలకు వెళ్లే లోపు తన ఆటోలో ప్రయాణికులు టివి పాటలు చూస్తూ ఎక్కువ మంది కూర్చుంటే ఉక్క పోయకుండా ఫ్యాన్ ఏర్పాటు చేశానని, ప్రయాణికులు ఎంజాయ్ చేస్తారని అందుకే ఈ టివి ని ఫ్యాన్ ను ఏర్పాటు చేశానని రాము తన అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ ఆటోలో ఈ ఏర్పాట్లు చూసిన ప్రయాణికులు తమ గమ్య స్తానం చేరుకొనే లోపు ఆటోలోని టివిలో సినిమాలు, పాటలు చూస్తూ ఫ్యాన్ గాలిని అస్వాదిస్తూ హాయిగా ఇంటికి చేరుకోవచ్చు అంటూ ఈ ఆటోలో తెగ ప్రయాణాలు చేస్తున్నారు. ఇక మరొక ముఖ్య విషయం ఏమిటంటే, గర్భిణీలకు ఉచిత సర్వీస్, వికలాంగులకు, వృద్దులుకు ఉచితంగా గమ్యాస్థలానికి చేరుస్తాడు.

## హోమియో కళాశాల విద్యార్థి అదృశ్యం



**ఉప్పల్, జనవరి 23 (నిఘా న్యూస్):** రామంతపూర్ హోమియోపతి కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రఘు రాముడు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లా కొత్తగూడెం చెందిన చవాన్ పండిత్ కుమారుడు సాయి కిరణ్ (22) రామంతపూర్ హోమియోపతి కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 11వ తేదీ సంక్రాంతి సెలవులకు ఊరికి వెళ్ళిన సాయికిరణ్ ను తండ్రి చవాన్ పండిత్ ఈనెల 21వ తేదీన రామంతపూర్ కు తీసుకొని వచ్చి హోమియోపతి కాలేజీ ఎదురుగా ఉన్న శివశ్రీ హాస్టల్లో జాయిన్ చేసి వెళ్ళాడు. తిరిగి ఆదిలాబాద్ వెళ్లిన చవన్ పండిత్ కుమారుడు సాయికిరణ్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అయి ఉంది. హాస్టల్ కళాశాలలో సాయికిరణ్ గురించి ఆరా తీయగా ఎలాంటి వివరాలు తెలియ రాలేదు. దీంతో తండ్రి చవన్ పండిత్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బోగస్ పత్రాలతో... పేదల ఇల్లు కూల్చి

# కబ్జా చేస్తున్న బిల్డర్ వెంకటేష్

- ఏకశిలా నగర్ బాధితులను పరామర్శించిన
- సిపిఎం నేత చింతల యాదయ్య



**ఘట్‌కేసర్, జనవరి 23 (నిఘా న్యూస్):** పేదలను మోసం చేస్తున్న బిల్డర్ వెంకటేష్ పై కఠిన చర్య తీసుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని కొర్రెముల గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న ఏకశిలా నగర్ లో ఇటీవల వెలుగులోకి వచ్చిన భూ కుంభకోణంపై సిపిఎం నాయకుల బృందం గురువారం నాడు పర్యటించి ప్లాట్ల బాధితులను కలిసి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడుతూ మీకు మా పార్టీ నాయకులు అండగా నిలుస్తారని సిపిఎం పార్టీ నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్. సబితలు మాట్లాడుతూ 19 85లో 149 ఎకరాలలో 2187 ప్లాట్లు చేయడంతో చిరు వ్యాపారులు చిరు ఉద్యోగస్తులు కొనుగోలు చేశారని, ఈ సామాన్య ప్రజలు ఆనాడు ఇక్కడి ఏరియా అంత ఖాళీగా ఉండడంతో వచ్చి ఇల్లు కట్టుకునే పరిస్థితి లేక ఉండిపోయారు. దీంతో ఈ భూమిపై కన్నేసిన బిల్డర్ వెంకటేష్ మరికొందరు అధికారులతో కుమ్మక్కై దొంగ డాక్యుమెంట్లు,పాసుబుక్కులు సృష్టించి బ్యాంకులో 40 కోట్ల అప్పు తీసుకున్న వెంకటేష్ పై భూ కబ్జా, చీటింగ్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని సిపిఎం మండల కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంది కొనుగోలు చేసిన ప్లాట్లను రోజు ఈ భూమి వ్యవసాయ భూమి మాది అని దొంగ పాసుబుక్కులు సృష్టించి రౌడీలను గుండాలను పెట్టి ప్లాట్ల యాజమాన్లను భయభ్రాంతులకు గురిచేసి వారి ప్లాట్లను కాజేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. కొర్రముల గ్రామపంచాయతీలో ఈ ప్లాట్లకు ఒక్కొక్కరు పర్మిషన్ తీసుకొని బ్యాంకులలో లోన్లు పెట్టుకొని వచ్చిన దాంతో ఇల్లు నిర్మించుకుంటే బిల్డర్ వెంకటేష్ కిరాయి గుండాలని పెట్టి జెసిపి సహాయంతో కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డర్ వెంకటేష్ కు సహకరిస్తున్నటువంటి అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ ప్లాట్ల యజమానులకు పోలీసు వ్యవస్థ రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు చల్లగుండ అరుణ, కే అలివేల, జి నాగమణి, బి సునీత, ప్లాట్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com